పొరపాటుకు తావు ఇవ్వొద్దు

- కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, నవంబర్ 13 : సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వేలో పొందుపర్చిన అంశాలకు అనుగుణంగా నిర్దేశించిన కోడ్‌లు దస్త్రాల్లో కచ్చితంగా నమోదు చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. బుధవారం మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 42వ వార్డులో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. సర్వే వివరాలు నమోదులో జాగ్రత్తగా కోడ్‌లు, వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ పరిస్థితుల్లోనూ పొరపాటుకు తావు ఇవ్వొద్దని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది వెంకటయ్య పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ : సర్వే వివరాలు పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిర

సిబ్బందితో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

తప్పిదాలు లేకుండా సర్వే చేపట్టాలి

నవాబ్‌పేట, నవంబర్ 13 : ఎలాంటి తప్పిదాలు లేకుండా సామాజిక సర్వే చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ సూచించారు. మండలంలోని పోమాల్ గ్రామంలో చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఆయన బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సర్వే సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఇచ్చిన ఫార్మాట్‌లోని ఏ ఒక్క కాలమ్ కూడా వదిలిపెట్టకుండా పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి సర్వే చేయాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జయరామ్ నాయక్, ఎంఈవో నాగ్యానాయక్ పాల్గొన్నారు.

ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

తేమ శాతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

మద్దూర్ (కొత్తపల్లి), నవంబర్ 13 : వరి కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని మిల్లులు, గోదాంలకు తరలించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం మద్దూర్ మండలం పల్లెగడ్డతండా, దోరేపల్లిలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రోజుకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అలాగే రైతులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వీలైనంత తొందరగా కేటాయించిన రైస్ మిల్లులు, గోదాంలకు తరలించాలన్నారు. కాంటాలు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్ యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పల్లెగడ్డ తండా కేంద్రానికి అవసరమైన యంత్రాలను ఎందుకు సమకూర్చలేదని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి బాలమణిని ఫోన్లో కలెక్టర్ ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైన సదుపాయాలన్నీ కల్పించాలన్నారు. మద్దూరుకు 15 కేంద్రాలు మంజూరు కాగా, ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం మద్దూర్‌లో సమగ్ర కుటుంబ సర్వేను పర్యవేక్షించి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలని సూచించారు.

డిసెంబర్4న జరిగే పరీక్షకు సిద్ధం కావాలి

- ఏఎంవో శ్రీనివాసులు

భూత్పూర్, నవంబర్ 13 : దేశవ్యాప్తంగా జరిగే న్యాస్ పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఏఎంవో దుంకుడు శ్రీనివాసులు కోరారు. బుధవారం ఆయన మండలంలోని కరివెన గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం డిసెంబర్4వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే న్యాస్(నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే)పరీక్షకు సంబంధించి మాట్లాడారు. జెడ్పీహెచ్ఎస్ విభాగంలో 6, 9వ తరగతి విద్యార్థులకు, ప్రాథమిక విభాగంలో 3వ తరగతికి పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎం రాణీ మాలినిదేవి, ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య, సీఆర్పీ పాల్గొన్నారు.

అధ్యాపకురాలికి డాక్టరేట్

శ్రీవాణిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 13 : జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు శ్రీవాణికి డాక్టరేట్ వరించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్రప్రసాద్ బుధవారం ఆమెను అభినందించారు. యూపీలోని గ్లోకల్ యూనివర్సిటీలో గైడ్ టీచర్ ప్రొఫెసర్ లతా నాగపాల్ ఆధ్వర్యంలో తెలంగాణలోని ఎంపిక చేయబడిన రోడ్‌సైడ్ మొక్కలపై వాయు కాలుష్య ప్రభావం అనే అంశంపై శ్రీవాణి పరిశోధన చేశారు. దీనికి గానూ గ్లోకల్ యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను అందజేసింది. ఈ సందర్భంగా ఆమెను కళాశాల అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

ధన్వాడ, నవంబర్ 13 : క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఎంఈవో గాయత్రి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వాలీబాల్ అండర్-14 క్రీడాకారుల ఎంపికలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ జిల్లా జట్టుకు ఎంపి క్కై క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎదగాలని సూచించారు. ఎస్‌జీఎఫ్ బాలబాలిక జట్టు ఎంపికలను చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి వెంకటేశ్ శెట్టి, హెచ్ఎం నర్సింహయ్య చారి, పీడీలు నెల్సన్, అనంతసేన, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే మండల కమిటీ ఎన్నిక

కోస్గి, నవంబర్ 13 : జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందని సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కోస్గిలో టీయూడబ్ల్యూజే సమావేశం నిర్వహించి మండల కమిటీని ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా శంకర్, ఉపాధ్య క్షుడిగా ఎండీ సమీర్, ప్రధాన కార్యదర్శిగా బాలరాజు, కార్యదర్శులుగా దత్తు, ఎండీ రషీద్, కోశాధికారిగా కె.శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా సాయిరాజ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మధు, రాష్ట్ర సోషల్ మీడియా కార్యవర్గ సభ్యుడు రఘు, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్, జిల్లా కార్యదర్శి అజీజ్, జిల్లా కార్యకవర్గ సభ్యులు చంద్ర శేఖర్, రమేశ్ గౌడ్, జర్నలిస్టులు రమణారెడ్డి, మోహన్, సల్మాన్‌రాజ్, రాజు, మల్లేశ్, కృష్ణ, హజీజ్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

నారాయణపేట రూరల్, నవంబర్ 13 : మండలంలోని జాజాపూర్ ప్రాథమిక, ఉర్దూ పాఠశాలలను ఎంఈవో బాలాజీ, క్లస్టర్ జీహెచ్ఎం సత్యనారాయణసింగ్ బుధవారం తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల రిజిస్టర్, ఇతర రికార్డులను పరిశీలించారు. అంతకుముందు విద్యార్థులో ప్రార్థన చేయించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), నవంబర్ 13 : కౌకుంట్ల మండల కేంద్రంలో బుధవారం దేవరకద్ర సహకార సంఘం ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీఏ సీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, డైరెక్టర్ కృష్ణగోపాల్, దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కతలప్ప, కురుమూర్తి ఆలయ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి శివకుమార్, ఏఈవో దివ్య, కార్యదర్శి శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

బాలకేంద్రంలో చిత్రలేఖనం పోటీలు

నారాయణపేట రూరల్, నవంబర్ 13 : ఈనెల 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలకేంద్రం ఆధ్వర్యంలో బుధవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 60మంది విద్యార్థులు పాల్గొనగా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాఫ్ నాగరాజు హాజరై విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాలకేంద్రం సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి, నర్సింహులు, వసంత్‌కుమార్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

మరికల్, నవంబర్ 13 : మండల కేంద్రంలో బుధవారం పోలీసులు ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ రాంచంద్రయ్య ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేసి అనుమానిత వేలి ముద్రలను సేకరించారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సీపీ రమేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తాసీల్దార్‌కు ఫిర్యాదు

మిడ్జిల్, నవంబర్ 13 : మండలంలోని రెయిన్ బో వెంచర్‌లో గ్రామ పంచాయతీకి ఇచ్చిన 10శాతం భూమి, ఐదు ఎకరాల 10 గుంటల భూమిని కొందరు రియల్ వ్యాపారులు అక్రమించుకొని అమ్ముకున్నారని తాసీల్దార్ రాజుకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన భూమిని పూర్తి స్థాయిలో విచారణ చేసి రిజిస్ట్రేషన్ రద్దు చేసి గ్రామపంచాయతీకి అప్పగించాలన్నారు. క్రీడా మైదనానికి గ్రామ పంచాయతీ స్థలంలో కేటాయించాలని కోరారు. తాసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన వారిలో భాస్కర్, చంద్ర శేఖర్, భాస్కర్‌గౌడ్, నిరంజన్ తదితరులు ఉన్నారు.

సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 13 : బాలలు సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని జిల్లా కోర్టు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పుట్టపాగ రఘుపతి సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వరకాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, బోయపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులకు ముఖ్య అతి థిగా హాజరై మాట్లాడారు. బాలబాలికలకు చట్టాలపై, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో యోగేశ్వర్‌రాజ్, మల్లారెడ్డి, వినోద్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారులందరికీ వ్యాక్సినేషన్ చేయించాలి

నవాబ్‌పేట, నవంబర్ 13 : ఐదేండ్లలోపు చిన్నారులందరికీ నిమోనియా వ్యాక్సినేషన్ చేయించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. పద్మ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను ఆమె బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానకు వచ్చిన బాలింతలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ నిమోనియా అనేది ఎక్కువగా ఐదేండ్లలోపు చిన్నారులకు, 60 ఏండ్లు దాటిన వృద్ధులకు వస్తుందన్నారు. వాటిని అరికట్టేందుకు ప్రభుత్వం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.రఫీక్, సిబ్బంది శ్రీజ, రమేశ్, జయశీల పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేపై కలెక్టర్ సమీక్ష

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, నవంబర్ 13: ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్ పక్కాగా నమోదు చేసేలా సూపర్ వైజర్‌లు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ విజ యేందిర బోయి సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమీక్ష సమావే శంలో మాట్లాడారు. సర్వేలో కుటుంబ వివరాలు నమోదు చేయడంలో ఉన్న సందేహాలు నివృత్తి చేశారు. బుధవారం నాటికి 5వ రోజు పూర్తి అయినట్లు సర్వేలో ఎన్యుమరేటర్లను పర్యవేక్షణ చేస్తూ తప్పులు లేకుండా కోడ్‌లు వివరాలు నమోదు చేసేలా చూడాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, సీఎంవో బైకని బాలుయాదవ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

మూసాపేట, నవంబర్ 13 : మండల కేంద్రంతోపాటు సంకల్మద్ది, నిజాలపూర్ గ్రామాల్లో అదనపు కలెక్టర్ మోహన్‌రావు బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించినట్లు మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ తెలిపారు. వరి ధాన్యాన్ని పరిశీలించి ధాన్యంలో తాలు, గడ్డి, దుమ్ము లేకుండా రైతులు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారని ఆ యన పేర్కొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ నిజాల పూర్‌లో జరుగుతున్న సామాజిక, ఆర్థిక ఇంటింటి సర్వేను పరిశీలించారు. సర్వేలో ఏమైనా ఇబ్బందులున్నాయా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయబ్ తాసీల్దార్ వినోద్‌కుమార్, ఆర్ఐ రవికుమార్, పంచాయతీ కార్యదర్శి మహేశ్ పాల్గొన్నారు.

విద్యావిధానాన్ని అమలు చేయాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 13 : రాష్ట్రంలో ప్రైవేటు విద్యా విధానాన్ని రద్దు చేసి కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్య క్షులాలు నారాయణమ్మ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో టీపీటీఎఫ్ జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో అంతరాలతో కూడిన విద్యావిధానం కొనసాగడం వల్ల ఆర్థిక అంతరాలు పెరిగిపోయి సమాజ విచ్ఛిన్నతకు దారితీస్తుందన్నారు. ప్రభుత్వం ప్రైవేటు విద్యావిధానాన్ని రద్దు చేసి యాజమాన్యాలను ఒకే గొడుకు కిందకు తీసుకొచ్చి శాస్త్రీయ, కామన్‌స్కూల్ విద్యా విధానాన్ని అమలు పర్చాలన్నారు.

టీపీటీఎఫ్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

టీపీటీఎఫ్ జిల్లా నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా మహమూద్, నవీన్, ఉపాధ్య క్షులుగా ఆశప్ప, విజయలక్ష్మి, కార్యదర్శులుగా ఆర్.విజయలక్ష్మి, అపర్ణ, ప్రవీణ్, వెంకటరాములు తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మహమూద్ మాట్లాడుతూ ప్రభుత్వం సర్వేలో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు రోజుకు 20 కుటుంబాలు పూర్తి చేయాలని టార్గెట్ విధించి ఒత్తిడిచేయడం సరియైనది కాదన్నారు. సర్వే గడువును పెంచాలని పేర్కొన్నారు.

కురుమూర్తిస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

కురుమూర్తి స్వామిని దర్శించుకుంటున్న రామ్మోహన్‌రెడ్డి

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), నవంబర్ 13 : చింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామ సమీపంలో కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కురుమూర్తి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనను శాలువాతో సన్మానించి వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహులుగౌడ్, ఆత్మకూర్, మాగనూరు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, ఎల్లారెడ్డి, నాయకులు మల్లేశ్, రామకృష్ణ, ఆంజనేయులు, చెన్నయ్య, అశోక్‌గౌడ్, రియజ్‌అలీ, ఈశ్వర్ యాదవ్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్ట్ దుర్మార్గం

కొత్తపల్లి : ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మద్దూర్ (కొత్తపల్లి), నవంబర్ 13 : కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ కొత్తపల్లిలో ధర్నా నిర్వహించారు. రాజకీయ కక్షతో అరెస్టులు చేసి బెదిరిం పుకు పాల్పడితే సహించేది లేదన్నారు. మార్నింగ్ వాక్‌కు వెళ్లిన పట్నం నరేందర్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయడం దుర్మార్గమని కొత్తపల్లి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం

పరిపాలన చేతగాక కక్ష్యసాధింపు చర్యలు

- గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రామకృష్ణ

కోస్గి, నవంబర్ 13 : కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని, పరిపాలన చేతగాక కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రామకృష్ణ అన్నారు. బుధవారం కోస్గి శివాజీ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి పాలనను గాలికొదిలేసి అరెస్టులు, అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటన్నారు. లగ్‌చర్లలో కలెక్టర్‌పై రైతులు దాడి చేస్తే పట్నం నరేందర్‌రెడ్డి చేయించాడని అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. కలెక్టర్‌పై దాడిని తాము ఖండిస్తున్నామని, కానీ రైతులకు నష్టం చేయాలని చూస్తే సహించేది లేదన్నారు. అరెస్టు చేసిన రైతులను, పట్నం నరేందర్‌రెడ్డిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రోడ్డుపై బైఠాయించిన నాయకులను పోలీసులు పోలీస్ స్టేషన్‌కు లాక్కెళ్లారు. కార్యక్రమంలో నాయకులు జనార్దన్‌రెడ్డి, సాయిలు, వెంకట్ నర్సింహులు, నరేందర్‌రెడ్డి, పోచప్ప, సాయప్ప పాల్గొన్నారు.

నరేందర్‌రెడ్డి అరెస్టు అక్రమం

నారాయణపేట రూరల్, నవంబర్ 13 : మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు వెంకటేశ్ ముదిరాజ్ బుధవారం ఖండించారు. దర్యాప్తు లేకుండా అక్రమంగా అరెస్టు చేయడం ఎంత వర కు సమంజసమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అరెస్టులు చేయించడం తగదన్నారు.

పీజీ సెమిస్టర్-4 ఫలితాలు

ఆన్‌లైన్‌లో విడుదల చేయాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 13: పీజీ సెమిస్టర్-4 పరీక్ష ఫలితాలు ఆన్‌లైన్‌లో విడుదల చేయాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆఫ్‌లైన్‌లో ఫలితాలు విడుదల చేయడం వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఆర్థిక భారం తీవ్రతరమవుతుందన్నారు. ఆన్‌లైన్‌లో ఫలితాలు వస్తే పీజీ ఉత్తీర్ణత సాధించినట్లు నెట్ మెమో వస్తుందని తద్వారా తాత్కాలిక, ఒప్పంద ఇతరత్రా ఉద్యోగాలు చేస్తూ కళాశాలల రుసుములు చెల్లించి అనంతరం ఒరిజినల్ మెమో పొందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. అధికారులు ప్రైవేటు యాజమాన్యాలతో కుమ్మక్కు కావడంతో నిరుపేదలకు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు దూరం అయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. మొదటి, రెండో, మూడో సెమిస్టర్ ఫలితాలు ఏ విధంగా ఆన్‌లైన్‌లో ఇస్తున్నారో అదే తరహాలో నాల్గో సెమిస్టర్ ఫలితాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీయూ ఏబీవీపీ కార్యదర్శి శివకుమార్, అకాడమిక్ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్, శ్రావణ్ కుమార్, సతీశ్, తిరుమల్, ఓంప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వాక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను ''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా'' తేదీ: **25 నవంబర్, 2024న మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం. మధ్య** (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది. **రుణగ్రహీతలు మరియు బకాయి మొత్తం వివరాలు:**

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నెం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	మహబూబ్‌నగర్ [TG]	xxxxxxxxxxxxx7468	దేవని రవీందర్	71836.66	06-సెప్టెంబర్-24	20	18.7
2	గద్వాల్ MHB TG	xxxxxxxxxxxxx9115	గంగిరెడ్డిగారి వీరారెడ్డి	89238.03	25-అక్టోబర్-24	21	18.6
3	వనపర్తి TG	xxxxxxxxxxxxx9816	లావణ్య లక్ష్మణ్	191609	07-జూన్-24	46.9	40.22

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో **మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం.** మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్.

వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- కలెక్టర్ విజయేందిరబోయి

ధాన్యం కొనుగోలు వివరాలను పరిశీలిస్తున్న కలెక్టర్

పాలమూరు, నవంబర్ 13 : ధాన్యం కొను గోలు కేంద్రంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని, రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం మహబూబ్‌నగర్ రూరల్ మండలం కోటకదిర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మన్యంకొండ స్టేజి వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. కేంద్రంలో ధాన్యం, కొను గోళ్లే వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వోపీఎంఎస్‌లో నమోదు చేసి 48గంటల్లో రైతులకు చెల్లింపులు చేయాలని పౌరసరఫరాల శాఖ డీఎంను ఆదేశించారు. అదేవిధంగా సన్న రకం ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతులకు బోనస్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ ఎండీ ఇర్ఫాన్, జిల్లా సహకార అధికారి శంకరాచారి, సహకార అడిట్ అధికారి టైటస్‌పాల్ పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితేనే విజయం

- పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ శ్రీనివాస్

పీయూ వీసీ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ప్రవీణ, చంద్రకిరణ్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 13: ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితేనే విజయం వరిస్తుందని పాలమూరు యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం వర్సిటీ లైబ్రరీ ఆడిటోరియంలో పీయూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంపై నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువత సామాజిక బాధ్యత కలిగి ఉండా